# బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చెయ్యాలి

## పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ను ఫోక్సో చట్టం కింద వెంటనే అరెస్టు చేయాలని, బండి భగీరథ్ ద్వారా లైంగికంగా వేధింపులకు గురైన మహిళా వారం రోజుల క్రితం న్యాయం చేయాలని హైదరాబాద్ లోని పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన పోలీసులు పట్టించకోవటం లేదని పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళాకు న్యాయం జరగకుండా అధికార ప్రోత్బలంతో మ్యానేజ్ చేసేందుకు కృషి చేస్తున్న బండి సంజయ్ తన కొడుకు వైఖరి పట్ల నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. పోలీస్ లు పోక్సో కేసు నమోదు చేసినప్పటికీ నత్తనడక చేపడుతున్న విచారణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ద్వంద్వ వైఖరి తెలంగాణ సమాజం గమనిస్తోందని అన్నారు. చట్టాలు పేద ప్రజలపై ప్రయోగిస్తారు తప్ప ఉన్నోళ్లకి వర్తించడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సిట్ విచారణకి హాజరుకావాలని కోరినా చట్టాన్ని గౌరవించకుండా తలదాచుకున్న బండి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేసి విచారణ జరపాలని పిడిఎస్ యు విద్యార్థి నేతలు డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ద్వంద్వ వైఖరి ప్రదర్శించకుండా నిష్పక్షపాతంగా సిట్ విచారణ జరిపేందుకు పోలీస్ లకు అధికారాలు ఇవ్వాలని తెలిపారు. చట్టం తన పని తాను చేసుకోవడానికి కేంద్ర సహాయశాఖ మంత్రి బండి సంజయ్ సహకరించాలని కోరారు. లేని పక్షంలో బాధిత మహిళకు అండగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్క గణేష్, ఎల్. అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు వైష్ణవి, నసీర్, నితిన్, జిల్లా సహాయ కార్యదర్శి సృజన్, జిల్లా నాయకులు దీపిక, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే



జుక్కల్, బతుకమ్మ :డోంగ్లీ మండలంలోని మారేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని గురువారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ముందు ముందు గ్రామం ఇంకా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిజాంసాగర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.


# హెచ్ పివి వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్ రాకుండా రక్షణ

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.బి.రాజశ్రీ



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :హెచ్ పివి వ్యాక్సిన్ వల్ల గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా 93 నుండి 100% వరకు సురక్షితంగా ఉంటుందని, బాలికల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.రాజశ్రీ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మాలపల్లి, అర్సపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని మత పెద్దలకు, డివిజన్ కార్పొరేటర్లకు హెచ్ పివి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ద్వారా మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వస్తుందని, ఈ క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తగా బాలికల్లో హెచ్ పివి టీకాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భారతదేశంలో మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ తరువాత రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అని అన్నారు. హెచ్ పివి వ్యాక్సిన్ కొత్త వ్యాక్సిన్ కాదని ప్రపంచవ్యాప్తంగా 2006 వ సంవత్సరం నుండి ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ హెచ్ పివి టీకాల పట్ల ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని, ముఖ్యంగా ఈ టీకా ద్వారా బాలికల్లో సంతానోత్పత్తి కలగదని, నెలసరి ఋతుచక్రంపై ప్రభావం చూపుతుందని అపోహలు ఉన్నాయన్నారు. కానీ ఈ వ్యాక్సిన్ సంతానోత్పత్తి పై, బాలికల్లో నెలసరి చక్రంపై ఎటువంటి ప్రభావాన్ని చూపదని తెలియజేశారు. అన్ని టీకాల మాదిరి ఈ టీకా తీసుకున్న తర్వాత కొద్దిపాటి దురద నొప్పి లాంటివి మామూలే అని పేర్కొన్నారు. ఈ హెచ్ పివి టీకాలపై జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.అశోక్, డా.అజ్మల్, డా.అజ్మతున్నీసా బేగం పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ సల్మా తహసీన్ మాట్లాడుతూ మైనార్టీ ప్రాంతంలోని ప్రతి ఒక్క అర్హులైన బాలికకు హెచ్ పివి టీకాను ఇప్పించడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.సికందర్ నాయక్, రాణా ప్రతాప్, డా.నవ్య, కార్పొరేటర్లు, షకీల్ సాహబ్, ఇంతియాజ్ సాహబ్, రియాజ్ సాహెబ్, అమన్ ఫారూఖ, ఆదిత్య, ముజీబ్, ఆజాద్, తదితర మత పెద్దలు, డిహెచ్ఈ గన్పూర్ వెంకటేశ్వర్లు, గోవర్ధన్, మనోహర్, తరుణ్, శ్యామల, షాదుల్లా, ఏఎన్ఎం లు, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఖాజీపై కేసు నమోదు



**FIRST INFORMATION REPORT**
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Nizamabad P.S. Nizamabad VI TN Year 2026 FIR No. 121/2026 Date 12-05-2026
2. Acts & Section(s): 318(4),336(2),336(3),r/w 339 BNS
3. a) Occurrence of Offence: Day Tuesday Date & Time From
Date & Time To Prior To 12-05-2026 10:00:00 Time Period
b) Information Received at P.S.: Date & Time 12-05-2026 11:00:00
General Diary Reference: Entry No 11 Date & Time 12-05-2026 11:00:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 6 km , East Beat No.
b) Address Place Area/Mandal Street/Village Nizamcolony
City/District NIZAMABAD State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Sanobar Khanam
b) Father's /Husband's Name Shaik Shahab Uddin
c) Date/Year of Birth Age 22 Years
d) Nationality India e) Caste Muslim
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Housewife Mobile No. 8185803879
h) Address House No 6-20-576/1 Area/Mandal Nizamabad South Street/Village Nizamcolony
City/District NIZAMABAD State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Shaik Shahab Uddin
b) Father's /Husband's Name Abdul Lathif
c) Occupation d) Caste e) Gender
f) Age Nationality

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :తన భర్తతో విడాకులు జరుగకున్న విడాకులు అయినట్టు సర్టిఫికేట్ జారీ చేసి అతను రెండో పెళ్లి చేసుకోవాడానికి కారకుడయ్యాడని మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వ ఖాజీపై పోలీసులు కేసు నమోదు చేశారు.. వివరాలు ఇలా ఉన్నాయి... నగరంలోని నిజాం కాలనీకి చెందిన సానోబర్ ఖానం అనే మహిలకు నాగారంకు చెందిన కార్ మెకానిక్ షేక్ షహబుద్దీన్ తో 2024 జనవరి 4న వివాహం జరిగింది. పెళ్లయిన కొన్ని రోజులకే భర్తతో పాటు అతని కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేదించడంతో 2024 నవంబర్ 1న మహిళ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పోలీసులు గృహ హింస కేసు నమోదు చేయగా అప్పటి నుంచి సోనాబర్ ఖానం తల్లి గారింటి వద్ద నిజాం కాలనీలో ఉంటుంది. అయితే షాహబుద్దీన్ తనకు తన భార్యతో విడాకులు జరిగినట్టు ఒక పేపర్ ఇవ్వగా దానిని ధృవీకరించిన ప్రభుత్వ ఖాజీ ముఫ్తీ మహబూబ్ ఖాన్ 7 ఫిబ్రవరి 2026న అతనికి రెండవ వివాహం జరిగినట్టు తెలిసిన సోనాబర్ ఖానం గుర్తించి ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు సోనబర్ ఖానం భర్త షేక్ షాహబుద్దీన్ తో పాటు అతడికి విడాకులు అయినట్టు ధృవీకరించి రెండవ వివాహం జరిపిన గవర్నమెంట్ ఖాజీ ముఫ్తీ మహభూబ్ ఖాన్ లపై కేసు నమోదు చేశారు పోలీసులు.

# ఎస్సేస్సీ విద్యార్థులకు సన్మానం




వేల్పూర్, బతుకమ్మ :2026-27 విద్యా సంవత్సరానికి గాను విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని రామన్నపేట్ జడ్పి హెచ్ ఎస్ ఎస్సేస్సీ పరీక్ష ఫలితాల్లోమంచి మార్కులు సంపాదించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.విద్యా వారోత్సవాల్లో భాగంగా ముందుగా బడిబాట కార్యక్రమంను నిర్వహించిన స్కూల్ సిబ్బంది హెడ్ మాస్టార్లు శివాజీ, నరేందర్ల ఆధ్వర్యంలో అడ్మిషన్ల కోసం ఇంటింటికి తిరగడం జరిగింది. అనంతరం స్కూల్ లో ఎస్సేస్సీ లో 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను, స్కూల్ టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నవీన్, అయ్యల కమిటీ చైర్మన్ రాజరాపు శోభన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునీత, అయ్యల కమిటీ సభ్యులు జంగిటి సాయిన్న, గుమ్ముల గంగధర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కమ్మర్ పల్లిలో సైబర్ సురక్ష - జాతీయ భద్రత కార్యక్రమం



కమ్మర్ పల్లి, బతుకమ్మ :నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు కమ్మరపల్లి పోలీసుల ఆధ్వర్యంలో గురువారం కమ్మరపల్లి మండల కేంద్రంలో "సైబర్ సురక్ష - జాతీయ భద్రత" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామస్థులకు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఇందులో భాగంగా ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులను క్లిక్ చేయకూడదని సూచించారు.ఓటిపి గోప్యతను గురించి వివరిస్తూ బ్యాంక్ అధికారులుగా లేదా ఇతర సేవల పేరిట ఫోన్ చేసే వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ వ్యక్తిగత సమాచారం లేదా ఓటిపిలను అడిగితే పంచుకోకూడదని హెచ్చరించారు.సైబర్ నేరాలు కేవలం వ్యక్తిగత నష్టమే కాకుండా జాతీయ భద్రతకు కూడా ముప్పుగా మారుతున్నాయని, బాధ్యతయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఫిర్యాదు చేసే విధానాన్ని ప్రజలకు వివరిస్తూ సైబర్ మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమ్మరపల్లి పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి



తహసీల్దార్ కిరణ్ :భీమ్ గల్, బతుకమ్మ :మండలంలోని అన్ని ప్యాడి సెంటర్లలో వరి దాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చెయ్యాలని తహసీల్దార్ కిరణ్ ఆదేశించారు.భీమ్ గల్ మండలం బాచంపల్లి, విప్రి గ్రామాల్లో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ఎంపీడీవో సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా సెంట్రల్ ఇన్చార్జిలతో తహసీల్దార్, ఎంపిడీఓలు మాట్లాడి ముందుగా వరి ధాన్యం కొనుగోలు వివరాలను తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సెంటర్లో ఉన్న బ్యాగులకు అవసరమైన లారీలను అందించుటకు డిఎం సివిల్ సప్లై, వాహన ఇన్చార్జి అధికారులతో మాట్లాడి త్వరితగతిన రైస్ మిల్లులకు పంపించాలన్నారు. సెంటర్లో కొనుగోలు కు సిద్ధంగా ఉన్న వరి ధాన్యాన్ని కాంటాతో వెంటనే కొనుగోలు చేయాలని సెంటర్ ఇంచార్జి లకు వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఐకెపి సిబ్బంది, సింగిల్ విండో సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.